ANDHRA JYOTHI

8 JUL 2021

## 400 లీటర్ల సారా స్వాధీనం

యానాం, జూలై 7: దరియాలతిప్ప ఎదురుగా గోదావరి మధ్యలో ఉన్న నావలో ఉంచిన 400లీటర్ల సారాను యానాం డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ్ సిబ్బందితో వెళ్లి స్వాధీనం చేసుకున్నారు. 8 సారా డబ్బాలు, సారా తయారీకి ఉపయోగించే యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిని డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ అమన్‌శర్మ పరిశీలించారు.

## లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డుపై మల్లాడి హర్షం

యానాం, జూలై 7: మల్లాడి సత్యలింగనాయకర్ ట్రస్టుకు వైఎస్సార్ లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డును ఏపీ ప్రభుత్వం ఇవ్వడంపై మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ఎంఎస్ఎన్ చారిటీస్ ట్రస్టుకు 150ఏళ్ల చరిత్ర ఉందన్నారు. ఈసందర్భంగా సీఎం జగన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రెన్యువల్‌కు సెప్టెంబరు 30 వరకు గడువు

యానాం, జూలై 7: వర్తకులు స్టాంపింగ్ రెన్యువల్ చేయించుకునేందుకు సెప్టెంబరు 30వరకు గడువు పొడిగించామని యానాం తూనికలు, కొలతల శాఖ అధికారి ఎస్.జయచంద్రన్ తెలిపారు.

ENADU

8 JUL 2021

## నాటుసారా పట్టివేత

యానాం: ముందస్తు సమాచారం మేరకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.సత్యనారాయణ దరియాలతిప్ప సమీపంలో గోదావరిలోని ఒక పడవలో ఉంచిన ఎనిమిది డబ్బాలతో 400 లీటర్ల నాటుసారా బుధవారం స్వాధీనం చేసుకున్నారు. డీసీ అమన్‌శర్మ సరుకును పరిశీలించి కేసు నమోదు చేసి నిందితులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

## రక్షిత నీటి సమస్యపై అధికారుల పరిశీలన

యానాం: సావిత్రినగర్ ప్రజలు ఎదుర్కొంటున్న రక్షిత నీటి సమస్యకు కారణాలు గుర్తించేందుకు ప్రజారోగ్యశాఖ ఈఈ పక్కీరస్వామి బుధవారం గ్రామంలో పర్యటించారు. వారంలోపు నీటి సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

8 JUL 2021 ANDHRA PRABHA

## త్రాగునీటి సమస్యపై స్పందించిన అధికారులు

యానాం, ప్రభన్యూస్ : యానాం ఓవారు ప్రాంతమైన సావిత్రి నగర్ గ్రామం లోని త్రాగు నీరు అందక కొన్ని నెలలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు స్వీకరించి తక్షణమే స్పందించిన ప్రజా పనుల శాఖ అధికారులు బుధవారం సావిత్రి నగర్ గ్రామం లోని త్రాగు నీరు అందని ప్రాంతాలను ప్రజా పనుల శాఖ అధికారులు పరిశీలించారు మరో రెండు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా పనుల శాఖ ఈఈ , ఎఈ శ్రీను లు గ్రామ పెద్దలు మల్లాడి రాజా ,రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

## స్టాంపింగ్ గడువు పెంపు

యానాం ప్రభ న్యూస్

కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో కరోనా విలయ తాండవం చేసిన నేపథ్యంలో వ్యాపార సంస్థలు ప్రభుత్వం నుండి పొందవలసిన తూనికలు కొలతలు స్టాంపింగ్ అనుమతులకు మూడు నెలలు గడువు పెంచుతున్నట్లు డిప్యూటీ తాసిల్దార్ జై .చంద్రన్ ఓ ప్రకటనలో తెలిపారు 20 21 సంవత్సరానికి సంబంధించి తూనికలు కొలతలు శాఖ నుండి స్టాంపింగ్ అనుమతులు పొందవలసిన వారికి సెప్టెంబర్ 30 వరకు ఈ అవకాశం కల్పిస్తూ పుదుచ్చేరి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది అదనపు ఫీజు ఉండదన్నారు ఈ అవకాశాన్ని వ్యాపార సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు